నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

బుధవారం 30 ఆగస్టు 2023

జూనియర్ కాలేజీలో అడ్మిషన్‌లకు ఆహ్వానం



నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 2023-2024 అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం కోరారు. నిజాంసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులు ప్రారంభించామని, పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు కాలేజీలో చేరాలని ఆయన కోరారు. అడ్మిషన్ ఫీజు, టెక్స్ట్ బుక్స్ ఉచితంగా ఇస్తామని చెప్పారు. వేరే గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యం కూడా ఉంటుందని అలాగే స్కాలర్షిప్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

ఆలయాన్ని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయాన్ని అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్ మంగళవారం కుటుంబ సభ్యులతో ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, అర్చకులు రామగిరి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజోపయోగ పనులు పూర్తిచేయాలి

- దిశా సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయించేం దుకు అధికారులు చొరవ చూపాలని, పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చిం చారు. ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, కంపా నిధులతో చేపట్టిన పనులు, ట్రిపుల్ ఆర్ పథకం కింద చెరువుల ఆయకట్టు స్థిరీకరణ, మరమ్మతులు, జాతీయ ఆరోగ్య మిషన్, ఫసల్ బీమా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వనిధి, రూర్బన్, ముద్ర రుణాల పంపిణీ, విద్యాభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా పథకాల కింద కేంద్ర నిధులతో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద అప్రోచ్ రోడ్ నిర్మాణంతో పాటు ఆయాచోట్ల ఆర్ఓబి నిర్మాణ పనులు ఎందుకు మందకొడిగా కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులను వివరణ కోరారు. ఇప్పటికే గడువు ముగిసినా పనులు కొలిక్కి రాలేకపోతున్నాయని అన్నారు. నిర్దిష్ట గడువు లోపు పనులను పూర్తి చేయడంలో విఫలమ వుతున్న కాంట్రాక్టర్లపై నిబంధనలకు అనుగు ణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడవిమామిడిపల్లి ఆర్వోబి, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. అలాగే, మామిడిపల్లి, బోధన్, ఆర్మూర్ ఆర్.ఓ.బీ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వ్యవసాయ, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపర్చి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులకు హితవు పలికారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరయ్యిందా అని ఎం.పీ ఆరా తీశారు. దీనిపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ వివరణ ఇస్తూ, గతేడాది ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయిన వారికి పరిహారం మంజూరయ్యిందని, ఈ ఏడాది పంటలు నష్టపోయిన వారి జాబితాను ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన చోట లబ్ధిదారులను ఎంపిక చేసి త్వరితగతిన ఇళ్లను కేటాయించాలని ఎం.పీ సూచించగా, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. తదితర అంశల మీద సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, డీ ఆర్ డీ ఓ చందర్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

30 వేల ఖాళీలుంటే..
5 వేల పోస్టులకు నోటిఫికేషన్ వేస్తారా..?

- నిరుద్యోగ యువత ఆశలను నీరుగార్చిన బీఆర్ఎస్ : కలెక్టరేట్ ఎదుట డీవైఎఫ్ఐ ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల నుండి 30 వేల వరకు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 5000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ప్రకటన చేయడం ఎంతవరకు న్యాయమని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి ప్రశ్నిం చారు. నిరుద్యోగ యువత ఆశలను తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి నోటిఫికేషన్‌లో పేరుతో నీరుగార్చిందని మండిపడ్డారు. డివైఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వ హించారు. సూరి మాట్లాడుతూ 2022 మార్చి 8 తారీఖున అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి 13,086 పోస్టులను భర్తీ చేయుటకై నోటిఫికేషన్లు తక్షణమే విడుదల చేయాలని విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ప్రగల్భాలు పలికారని, కానీ ఏడాదిన్నరగా పట్టించుకోలేదని అన్నారు. ఉన్నట్టుండి రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల ప్రచారంలో గొప్పలు చెప్పుకోవడం కోసం మాత్రమే ఏదో తూతూ మంత్రంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేశారని, కానీ నిరుద్యోగ యువతకు న్యాయం చేసే విధంగా లేదని మండిపడ్డారు. తక్షణమే ఇచ్చినటువంటి ప్రకటనను వెనక్కి తీసుకొని 13086 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు పునర్ ప్రకటన చేయాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి ఆశీర్వాదం, జిల్లా సహాయ కార్యదర్శి హెచ్ సాయినాథ్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్, మహేష్, దుర్గ, ఆశ, వినయ్, లు పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

- జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఐద్వా



ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన ఔషదాలు లేకపోవడంతో బయటకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం వెంటనే మందులు అందుబాటులో ఉంచాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ నాయకులు మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేదే నిరుపేదలు వారికి బయట మెడిసిన్ రాసేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్ని రకాల రోగులు ఉన్నారో అన్ని రకాల మెడిసిన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. అలాగే గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం ఆసుపత్రికి వస్తే వారితో సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, వారితో ఓపికతో మాట్లాడి వారికి అర్థమయ్యే విధంగా వివరించే ప్రయత్నం చేయాలి కానీ.. దురుసుగా ప్రవర్తించొద్దని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు లావణ్య, జిల్లా నాయకులు రజియా, నాయకులు కళావతి, సంధ్య పాల్గొన్నారు.

ఏకగ్రీవ తీర్మాణంతో ఓట్లు పొందలేరు

- కేసీఆర్ మొప్పుకోసమే అసత్య ప్రచారాలు : కాంగ్రెస్



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజల అవసరాలకు అనుగుణంగా, గ్రామ సభలో చర్చించి ఏకగ్రీవ తీర్మానాలు చేయాలి గాని, బి ఆర్ ఎస్ నాయకుల ఒత్తిడితో సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారని, ఏకగ్రీవ తీర్మానాలతో ప్రజల నుండి ఓట్లు సాధించలేరని, ఇది బి ఆర్ ఎస్ నాయకులు తెలుసుకోవాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి సూచించారు. మండలంలోని స్కూల్ తాండ, జగదాంబ తండా, రమణ తాండతో పాటు అన్నారంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బైక్ ర్యాలీ నిర్వహించారు. కెసిఆర్ మెప్పు కోసమే బి ఆర్ ఎస్ నాయకులు ఏకగ్రీవ తీర్మానాలని అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఏకగ్రీవ తీర్మానాలు చేయడం ప్రజల ఓటు హక్కును హరించడమేనని, నియంతృత్వ పాలనలో ప్రజలు గమనిస్తున్నారని, కెసిఆర్ పై షబ్బీర్ అలీ అత్యధికం మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సల్మాన్, దయానంద్, గణేష్, రమేష్, అనీఫ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం



రామారెడ్డిలో 5కే రన్

నవతెలంగాణ-జుక్కల్/రామారెడ్డి

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ జుక్కల్ ఆధ్వర్యంలో మండలంలోని నేషనల్ వాలీబాల్, రెజ్లర్ ప్లేయర్లను సన్మానించారు. మంగళవారం స్థానిక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ వాలీబాల్ ప్లేయర్ కాశీం, రెజ్లింగ్ ప్లేయర్ ఆనంద్, నేషనల్ టెన్నిస్ ప్లేయర్ విలాస్‌ను సన్మానించారు. కార్యక్రమలో క్లబ్ ట్రెజరర్ బానుగౌడ్, క్లబ్ మెంబర్ మొగులయ్య, బాలాజీ, యువకులు రహీమ్, చైతన్య, మోహన్ పాల్గొన్నారు.

రామారెడ్డి : ధ్యాన్‌చంద్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని రెడ్డి పేట జిల్లా పరిషత్ పాఠశాలలో 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బస్వ రాజు మాట్లాడుతూ.. చదువుతోపాటు విద్యార్థుల ఆరోగ్యకరమైన జీవితానికి ఆటలు, వ్యాయామాలు ఎంతో ముఖ్యమని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చేనేతపై పన్ను.. మోడీ ఘనతే

- బ్రిటిష్ వాళ్లు కూడా వేయలేదు
- పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత



ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

చేనేతపై పన్ను విధించిన ఘనత ప్రధాని మోడీకి చెల్లిందని, నాడు బ్రిటిష్ పాలనలో సైతం చేనేతపై పన్ను విధించలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కులమతాలకతీతంగా అందరి సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. నగరంలో ఓ ఫంక్షన్ హాల్‌లో పద్మశాల కులస్తులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తతో కలిసి ఎమ్మెల్సీ కవిత హాజరైయ్యారు. నిజామాబాద్ నగరం లోని 51 పద్మశాలి సంఘాలకు 2 కోట్ల 55 లక్షల రూ.ల సి.డి.పి. నిధులను కేటాయించి ప్రొసీడింగ్ కాపీ లను పద్మశాలి సంఘ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పద్మశాలి కుల సంఘానికి 51 తర్వలకు రెండు సార్లు 5 కోట్ల మేర నిధులు మంజూరు చేశామని, భవనాలు నిర్మించేందుకు సైతం నిధులు మంజూరుచేసినట్టు తెలిపారు. రాజకీయంగా పద్మశాలిలకు 3 కార్పొరేటర్ టికెట్‌లు ఇచ్చినట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, మరోసారి బిగాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, పద్మశాలి సంఘం నాయకులు యాదగిరి, గుజ్జేటి వెంకట నర్సయ్య, యెనుగందుల మురళి, బిళ్ళ మహేష్, సిరిగాధ ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి

- ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి
- పలుచోట్ల ముందస్తు అరెస్టు



కామారెడ్డిలో విప్ ఇంటి ఎదుట..



నిజాంసాగర్‌లో అరెస్ట్

నవతెలంగాణ-కామారెడ్డి/రామారెడ్డి/మాచారెడ్డి

ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా, ఉదయం 7 గంటలకే ఆశా వర్కర్లను ముందస్తుగా ఇంటి నుండి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారికి మద్దతు తెలిపారు. కరోనా సమయంలో దగ్గర వారు సేవ చేయకున్నా, ప్రాణాలకు ప్రాణంగా పెట్టి ఆశా వర్కర్లు అందించిన సేవను మరువలేనివని, వారికి పాదాభివందనాలు తెలిపారు. వైద్య సేవలు అందించవలసిన ఆశా వర్కర్లతో బిఎల్ఓ ల పనులు చేయించడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోసానిపేట సర్పంచ్ గిరి రెడ్డి మహేందర్ రెడ్డి, గజల చిన్నరాజు, పెండ్యాల నర్సారెడ్డి, బండి ప్రవీణ్, నామాల రవి, తోట లింగం, తదితరులు ఉన్నారు.



మాచారెడ్డిలో ముందస్తు అరెస్ట్

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

మాచారెడ్డి : మండలంలోని ఆశ వర్కర్లను మంగళవారం మాచారెడ్డి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి ఉన్నందున ముట్టడికి వెళ్లకుండా ఆశవర్కర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

నిజాంసాగర్ : మండలంలోని ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశ వర్కర్లు ఎమ్మెల్యే హనుమాన్ షిండే ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నిస్తున్నారని సమాచారంతో పోలీసులు ఆశ వర్కర్లను నిజాంసాగర్‌లో అరెస్టు చేశారు. ఆశ వర్కర్ల అధ్యక్షురాలు రుక్మిబి మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, తమకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే
పల్లెల్లో మౌలిక సదుపాయాలు

- సర్వసభ్య సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-మద్నూర్

స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడు జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసిఆర్ హాయంలో పల్లెలు ప్రగతి చెందుతూ మౌలిక సదుపాయాల అభివృద్ధి అన్ని రంగాల్లో పల్లెలు ప్రగతి పొందుతున్నాయని ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. గ్రామాలకు రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయని బ్రిడ్జిల నిర్మాణానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వాగ్మారే లక్ష్మీబాయి అధ్యక్షతన నిర్వహించగా.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మిషన్ భగీరథ నీళ్లు ప్రతి గ్రామానికి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ పథకం ఏఈ గణేష్‌ను ఆదేశించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో మద్నూర్ ఉమ్మడి మండలంలో 20 పాఠశాలలు కొత్త భవనాల నిర్మాణం పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, మద్నూర్ తహసీల్దార్ ముజీబ్, డోంగ్లి మండల తహసీల్దార్, మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, సర్పంచ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేష్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ రవీందర్ బాబు, పశు వైద్య డాక్టర్ బండి వార్ విజయ్, ఎంఈఓ రాములు, వెంకట నరసయ్య, ఎంపీఓ పద్మ, ఏపీఎం మనోహర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వినోద కవిత వివిధ శాఖల అధికారులు సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హన్మంత్‌షిండేకు సన్మానం

డోంగ్లి మండలంలోని మాదన్ ఇప్పర్గా గ్రామానికి రోడ్డు అభివృద్ధి కోసం కోటి యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే ఆ గ్రామ సర్పంచ్ రాజు పటేల్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు.

డోంగ్లి గ్రామం నుండి మాదన్ ఇప్పర్గా గ్రామం వరకు బీటి రోడ్డు అభివృద్ధి కోసం కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ రాజు పటేల్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

వర్షానికి వార్డంతా చిత్తడి

- పొంగిపొర్లిన డ్రయినేజీ.. పాలకులపై స్థానికుల ఆగ్రహం



నవతెలంగాణ-జుక్కల్

ఐదునిమిషాల పాటు కురిసిన వర్షానికి సైతం జుక్కల్‌లోని ఐదవ వార్డు చిత్తడిగా మారుతోందని, డ్రయినేజీలు పొంగిపొర్లుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరి ఇండ్లల్లోకి వచ్చాయని.. పాలకులు పనితనానికి నిదర్శనమని మండిపడుతున్నారు. నీరు నిల్వ కుండ ఉండేలా ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓట్లప్పుడే తాము గుర్తుకొస్తామని, తర్వాత పట్టించుకునే వారే ఉండటం లేదని వాపోయారు. ఈ సందర్భంగా నీటిని ఎత్తుపోస్తూ పాలకులను దుర్భాషలాడుతున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/గాంధారి

ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ బాలుర హాస్టల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే జీతం ఇవ్వాలని, గత ఐదు ఆరు నెలల నుంచి జీతాలు రావటంలేదని తమను రెగ్యులరైజ్ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాలుగో తరగతి ఉద్యోగులు ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంతో పాటు జిల్లా లోని ప్రభుత్వ సంక్షేమశాఖలో పని చేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ 4వ తరగతి ఉద్యోగులస్తులు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బి శంకర్, అధ్యక్షులు రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బి శంకర్, ప్రధాన కార్యదర్శి బాగయ్య, సభ్యులు శ్రీహరి కాశీరాం, సుగుణ, కవిత, స్వప్న, బేతయ్య కిషన్ ,ఆసిఫా తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల బస్తీ గృహంలో మంగళవారం స్థానిక పిహెచ్సి వైద్యులు సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య క్యాంపులు నిర్వహించారు. వస్తి గృహంలోని 75 మంది విద్యార్థులకు గాను, 35 మంది విద్యార్థులకు జ్వరం, జలుబు, చర్మ వ్యాధి వంటి వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు చైతన్య, సిబ్బంది భీం, రమ్యశ్రీ, శ్రీహరి, దోమల శ్రీధర్, వార్డెన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం భవనంలో స్థానిక సర్పంచ్ జొన్న విజయ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యక్షులుగా ఎ. మానెవ్వ (బోల్లక్ పల్లి) ఉపాధ్యక్షురాలుగా ఆర్ .హన్మవ్వ (అల్లాపూర్) కార్యదర్శిగా యన్ .సుజాత (గోడమే గావ్) సహాయ కార్యదర్శిగా వి . శోభ (మార్దండ) కోశాధికారిగా అర్షియా ఫాతిమా (శ్రీ ఆంజనేయ -1) లను ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని వివిధ గ్రామంలో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధారి మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో గాంధారి మండలంలోని పెద్ద గుజ్జుల్, లొంకతండా, దుర్గం గ్రామంలో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ కమిటీలు నూతనంగా ఎన్నుకున్నట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మదర్, కామెల్లి బాలరాజు, లైన్ రమేష్, రాజు, జువ్వాడి సంగయ్య చిమన్ సాయిలు, అనిల్, శ్రీనివాస్, గణేష్, సయ్యద్ , బషీర్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్ ప్రైమరీస్కూల్‌లో మరుగుదొడ్లు ప్రారంభం



నవతెలంగాణ-కమర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల గదిని సర్పంచ్ సక్కారం అశోక్, ఎంపీడీఓ సంతోష్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, మండల పంచాయతీ అధికారి బాగయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, రాజమౌళి, బీఆర్ఎస్ నాయకులు నెల్ల రమేష్, శక్కారం నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

12 యూనిట్ల గొర్రెలు పంపిణీ



నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని బోర్గం (కె) గ్రామంలోని యాదవులకు రెండవ విడుత గొర్రెలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యులు డా.కిరణ్ దేశ్ పాండే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీలో భాగంగా రెండవ విడుతలో 12 యూనిట్లు బోర్గం గ్రామానికి వచ్చాయన్నారు. నిజామాబాద్ రెండవ డివిజన్ కార్పరేటర్ రాయ్ సింగ్ లబ్ధిదారులకు అందజేశారన్నారు. కార్యక్రమంలో గొర్రెల, మేకల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, మెడిద గంగాధర్, లక్ష్మన్, సాయిలు, లబ్దిదారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీసీబంధు చెక్కులు అందజేసిన ఎంపీపీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన ముగ్గురు బీసీ లబ్దిదారులకు మండల ఎంపీపీ కుంచల విమల రాజు బీసీ బంధు చెక్కులను మంగళవారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా చేపట్టిన బీసీబంధు పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు తొర్లికొండ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున బీసీబంధు చెక్కులను స్థానిక ఎంపీపీ కుంచాల విమల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కపత్రి సురేష్, ఎంపీటీసీ పద్మ, మండల కో ఆప్షన్ మెంబర్ ఏకే బుల్లెట్ అక్బర్‌ఖాన్, గ్రామశాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్లను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని రైల్వేగేట్‌తో పాటు దర్యాపూర్, మహంతం, ధర్మారం రైల్వేగేట్‌ల వద్ద బ్రిడ్జిల నిర్మాణం కోసం రైల్వే, రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని మెయిన్ రైల్వే గేట్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి, దర్యాపూర్, మహంతం, ధర్మారం వద్ద మ్యానువల్ గేట్లను తొలగించేందుకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణాల సాధ్యాసాధ్యాలపై పరిశీలించి నివేదికను తయారు చేసి, పలు శాఖల నుంచి త్వరితగతిన క్లియరెన్స్ అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ సురేష్, రైల్వేసెక్షన్ ఆఫీసర్ రవిప్రకాష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేందర్ కుమార్, తహసీల్దార్ ధన్వాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

1న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆర్మూర్

సెప్టెంబర్ 1 నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బాలయ్య, రాజన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు యు.ఎస్.పి.సి భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యలు, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పిఆర్‌సి కమిటీని వెంటనే వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ పక్షాన కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

- టీడీపీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి కరాటే రమేష్

నవతెలంగాణ-కోటగిరి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని టీడీపీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి కరాటే రమేష్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని, హామీలను విస్మరించి రోజుకో మాట మాట్లాడుతున్నారని అన్నారు. బాన్సువాడ టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి రమేష్ పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సయ్యద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

షాదీఖానా భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో మైనారిటీలకు మంజూరైన షాదీఖానా నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ సత్యనారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.10లక్షల షాదీఖానాకు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ మైనార్టీ సంక్షేమం కోసం నిధులు మంజూరు చేసిన స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మైనారిటీ అధ్యక్షులు మైబుబ్, సలీం, హైమద్, యూసఫ్, హస్సేన్, సిరాజ్, ఖాజా, నర్సింలు, లింగేశం, గోగుర్ల సాయిలు, చింతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

13వ రోజు ఏఎన్ఎంల సమ్మె

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు చేపట్టిన ఏఎన్ఎంల సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య మాట్లాడుతూ 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్ఎంలు సమ్మె నిర్వహిస్తుంటే సమ్మెను విరమింపజేసి సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిన్నెల హనుమాన్లు, వసంత, కళావతి, జమున, రమాదేవి, ఎస్.బుధమ్మ, పి.సుజాత, విట్టాబాయ్, జ్యోతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రెంజల్

మండలంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా ఓడ్డెన్న, కార్యదర్శిగా ఎస్కే నసీర్, ఉపాధ్యక్షులుగా మన్నె పోశెట్టి, సహాయ కార్యదర్శిగా అమీద్, కోశాధికారిగా సిద్ధ పోశెట్టిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతు సంఘం అధ్యక్షులుగా పెద్దులు, కార్యదర్శిగా పసుల గోపాల్, ఉపాధ్యక్షులుగా ఎల్.గంగాధర్, కోశాధికారిగా మోనాన్న, సహాయ కార్యదర్శిగా జబ్బర్‌ను ఎన్నుకున్నారు.

కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ 3వసారి ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు చేపట్టిన ర్యాలీ సందర్భంగా ఇష్టారీతిన బంటింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, దీనిపై మున్సిపల్ కమిషనర్‌కు వినతినిచ్చినా.. తగిన చర్యలు తీసుకోలేదని ఈ నేపథ్యంలో కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహరెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. పట్టణ అధ్యక్షులు ఉదయ్, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతన శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, విజయానంద్, కిరణ్, పల్లె శ్రీను, దొండీ ప్రకాష్, భరత్, చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో రెండు రోజులపాటు జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

మద్యం సేవించి వాహనం నడిపినందుకు రెండు రోజులపాటు జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నిజామాబాద్ జైలు శిక్ష విధించినట్టు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ విజయ్ బాబు మంగళవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మద్యం సేవించి వాహనం నడిపినందుకు నిజామాబాద్ ఒకటవ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాజిద్ మద్యం శాతం 158 ఎం.ఎల్, గోకుల్ రాజ్ పర్సంటేజ్ 235 ఎం.ఎల్ వచ్చిందని చూసిన జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ 29 ఉదయం రెండు రోజులపాటు జైలు శిక్ష విధించారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద ఆశాల ధర్నా


కంఠేశ్వర్ : అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా


నిజామాబాద్ రూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట..

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌రూరల్/ఆర్మూర్

ఆశావర్కల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశాకార్యకర్తలు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ అందరినీ రోడ్డు మీద పడేస్తుందన్నారు. కనీస వేతనం రూ.18000 ప్రకటించేవరకూ పోరాటం ఆపేది లేదని తెలియచేశారు. సెప్టెంబర్ 5న ఆశ డే సందర్భంగా పీహెచ్‌సి ముందు ధర్నా, సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే చర్చించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుకన్య, రేవతి, లలిత, రేణుక, స్రవంతి, నర్సా, శోభ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్ : రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కటారి రాములు, జిల్లా నాయకులు నర్సయ్య, ఆశా యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, రేణుక, బాలమణి మాట్లాడారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.

ఆర్మూర్ : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య అన్నారు. తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఏ శ్రీకాంత్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశాలు సరోజ, గంగామణి, సరస్వతి, వాణి, సునీత, టి.కల, సవిత, పద్మావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్ పట్టణంలో..

గిట్టుబాటు ధర కోసం పోరు

- అందుకు సిద్ధం కండి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి


మాట్లాడుతున్న ఉపాధ్యక్షులు జంగారెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిజామాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించారు. క్లాసుల ప్రారంభం సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నాయకులు గంగాధరప్ప జెండాను ఆవిష్కరించారు. ప్రారంభ సూచికగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి ప్రభుత్వ పథకాలు- సంఘం పనిపై క్లాసును బోధించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందని బడాదారులకు పెద్దపీట వేసి రైతంగాన్ని కార్పొరేట్లకు అప్పనంగా అప్పచెప్పుతుందని, రానున్న రోజుల్లో రైతు గిట్టుబాటు ధర కోసం స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, రైతులందరినీ ఏకం చేసి మరో పోరాటానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండవ క్లాసులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ మాట్లాడుతూ.. పాలకుల విధానాలు పెట్టుబడిదారులకే పెద్దపీట వేస్తాయని అన్నారు. సన్న చిన్న కారు రైతులను ఆదుకోవడానికి సిద్ధపడటం లేదని అన్నారు. ప్రభుత్వం రుణమాఫీ డబ్బులు మాఫీ చేస్తున్నట్టు చెప్పినప్పటికీ వడ్డీ కట్టాలని రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్లాసులకు రెండు రోజులపాటు ప్రిన్సిపాల్‌గా మోతీరాం నాయక్ వ్యవహరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు తోగటి భువనేశ్వర్, దేవేందర్‌సింగ్, జిల్లా సహాయ కార్యదర్శి నేరేడు గంగామణి, నాగరాజు, దేవుని రాజన్న, పద్మ, సాయిలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ అండగా ఉంటా

- ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి


ఎస్సీ ఫంక్షన్ హాల్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

అన్ని వర్గాల ప్రజలకూ అండగా ఉంటానని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నందిపేట్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్, పద్మశాలి సంఘం, గౌడ సంఘం ఫంక్షన్ హాల్‌ను సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఫంక్షన్ హాల్ పనులను మరింత వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఫంక్షన్ హాల్ చైర్మన్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, ఎర్రటి మోహన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పొగరి సంజీవ్, శ్రీధర్, జీవన్, ప్రశాంత్, రవి, మురళి, శుభాకర్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పలువురు..

ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని గంగర మంద, గుత్ప, చిక్లి, శాపూర్, మచ్చర్ల, మిర్దాపల్లి, కొల్‌పూర్ గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆడపడుచులకు కట్నం అందజేసిన ఎమ్మెల్యే..

నవతెలంగాణ-ఆర్మూర్

రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి ఐకేపీ మహిళలు, మెప్మా ఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మంగళవారం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దఎత్తున రాఖీలు కట్టడానికి వచ్చిన మహిళ సోదరీమణులకు ఎమ్మెల్యే, సతీమణి రజితరెడ్డి దంపతులు ఆడపడుచు కట్నంగా చీరలను అందజేసి కృతజ్ఞత చాటుకున్నారు.

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

- రాష్ట్ర పరిశీలకులు జగన్నాథ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర పరిశీలకులు జగన్నాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లోని ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం వివరాలు మహిళలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రత్యేక మహిళా కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రాష్ట్ర పరిశీలకులు తెలియజేశారు. 122 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు, 14 మంది మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, డాక్టర్ మానస పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ పరిశీలించారు. యుపిఎస్సి సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య పర్యవేక్షకుడు చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ చరణ్ ఇతరులు పాల్గొన్నారు.

తాడ్‌బిలోలి గ్రామసభలో పలు తీర్మానాలు


గ్రామసభలో పాల్గొన్న పాలకవర్గం

నవతెలంగాణ-రెంజల్

మండలం లోని తాడ్‌బిలోలి గ్రామ పంచాయతీలో సర్పంచ్ వెలుమల సునీత నరసయ్య అధ్యక్షతన గ్రామ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచా యతీకి సంబంధించిన వివరాలను పొందుపరచుటకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్‌ను కొనుగోలు చేయడం, డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం, ఉప సర్పంచ్ వార్డ్‌లో కొత్త పైపులైన్ ఏర్పాటు కోసం తీర్మానం చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా దోమల మందును పిచికారి చేయడం, వీధి దీపాలను ఏర్పాటు, లీకేజీలను మరమ్మతు చేయడం, బోరు మోటార్లను రిపేర్ చేయడం తదితర అంశాలపై పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మస్కూరి లక్ష్మీ వెల్మల నరసయ్య, గుజల నారాయణరెడ్డి, లక్ష్మీ, సునీత, నాగమణి, క్రాంతికుమార్, శాంత, మమత, ఎంపీటీసీ చింతకుంట లక్ష్మీ లింగారెడ్డి, గ్రామ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, కారోబార్ అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మండల ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే నెల సెప్టెంబర్ మొదటి వారంలో మండల ప్రజలకు అందుబాటులో ఉచిత కంటి వైద్య పరీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని మరొక గ్రామాన్ని ఎంపిక చేసి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓడీఎఫ్ ప్లస్ అంశాలపై గ్రామసభ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సక్కారం అశోక్ అధ్యక్షతన మంగళవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామ సభలో ఓడిఎఫ్ ప్లస్ అంశాలపై, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై చర్చించారు. ఆరు బయట మల మూత్ర విసర్జనకు వెళ్లకుండా, వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రజలు వినియోగించుకునేలా ప్రజల చైతన్యం తీసుకురావాలని సభలో తీర్మానించారు. గ్రామంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కూడా వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై చర్చించారు. కార్యాలయంలో కూడా మరుగుదొడ్లను వినియోగించుకునేలా సిబ్బందికి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, వార్డు సభ్యులు, నాయకులు బి.మహేష్, నారాయణ, రమేష్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రజలకు మోసపూరిత హామీలిచ్చారు

నవతెలంగాణ-వర్ని

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలిచ్చారని టీడీపీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జి కరాటే ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి, గిరిజనులకు పోడు భూములు, పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇంకా ఇవ్వలేదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విఠల్, తదితరులున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక కోటగల్లి బాలికల జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ 15వ మహాసభలు ఈనెల సెప్టెంబర్ 5వ తేదీన నిజామాబాద్ కేంద్రంలో నిర్వహించనున్నామని, ఈ మహాసభల్లో గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధి చేయాలని చెప్పి సమరశీల పోరాటాలు చేయనున్నట్టు తెలిపారు. స్థానిక కోటగల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో హాస్టల్ సౌకర్యం లేక చాలామంది విద్యార్థినిలు, ఇక్కడ అడ్మిషన్ తీసుకోలేక ప్రైవేట్‌లో చదువుకోలేక చదువుకు దూరమవుతున్నటువంటి పరిస్థితి కూడా నెలకొంది. అలాగే మౌలిక వసతులు కూడా లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నిజామాబాద్ నగర కేంద్రంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు విశాల్, నగర ఉపాధ్యక్షులు గణేష్, దీపిక, నాయకులు మహేష్, ఆజాద్, శైలజ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చందమామ తెచ్చిస్తామంటే నమ్ముతారా..?

- మంత్రి వేముల


బీఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-వేల్పూర్/ఏర్గట్ల

'అధికా రంలో ఉన్నప్పుడు ఏమీ చేయనోళ్లు.. ఇప్పుడు చందమామ తెచ్చిస్తాం' అంటే ప్రజలు నమ్ముతారా..? అని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ కార్యక్రమాలు, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, తటస్థులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో మంగళవారం చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాగేంద్ర నగర్ యువకులు..

ఏర్గట్ల : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నాగేంద్రనగర్ గ్రామంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వేల్పూర్‌లోని మంత్రి ప్రశాంత్‌రెడ్డి నివాసంలో సునీల్ యువసేన కార్యకర్త హరీష్, బీజేపీ కార్యకర్తలు ప్రవీణ్, బొల్లి శేఖర్, జంగంరాజు, బ్రహ్మానందం, మేర నరేష్, న్యాత రాహుల్, బొల్లి రమకాంత్, శ్రీకాంత్, బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ బద్రికృష్ణ, ఉపసర్పంచ్ కుర్మ శేఖర్, బాలాజీ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

25వ రోజుకు నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్ష

నవతెలంగాణ-బోధన్‌టౌన్

నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రభుత్వ పరం చేసి ఉద్యోగావకాశం కల్పించాలని బోధన్ పట్టణంలోని నిజాంషుగర్ ఫ్యాక్టరీ గేట్ ఎదుట కార్మికులు చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 25వ రోజుకు చేరుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికులకు పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకునే వరకు కార్మికులకు అండగా నిలిచి మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పేదలకు సేవ చేయటం మానవత్వం


దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని

పేదలకు ధనికులు సేవలు చేయటం మానవ ధర్మమని బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జి పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చందూర్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో పరుచూరి నర్సింహారావు వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పరుచూరి శ్రీధర్ తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఇలా పేదలకు బట్టలు పంపిణీ చేయటం ఒక మానవ దృక్పథమని సురేందర్‌రెడ్డి అన్నారు. తండ్రి జాడల్లో పిల్లలు నడుపటం వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. శ్రీధర్ చేసే సేవలు మరింత ముందుకు పోవాలని సూచించారు. పేదలకు సేవ చేయటం మరిచిపోకూడదని అన్నారు. సర్పంచ్ గంగారాం, సాయరెడ్డి, సమద్‌ఖాన్, సాయగొండ, సాయిలు, రాంరెడ్డి, ప్యారం అశోక్, కృష్ణగౌడ్, బాలరాజు గౌడ్, నరహరి, సలీమ్ తదితరులున్నారు.

గిడుగు రాంమూర్తి , ధ్యాంచంద్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని దోస్పల్లి గ్రామంలో సర్పంచ్ సునితా పటేల్ ఆధ్వర్యంలో గిడుగు రాం మూర్తీ, ధ్యాం చంద్ జయంతి వేడుకలు గ్రామ పంచాయతి పాలకవర్గంతో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళిఅర్పించారు. సర్పంచ్ సునితా పటేల్ మాట్లాడుతూ గొప్ప మహనీయకులను మరవకుండా ఉండి సమాజసేవకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పింకుబాయి, కార్యదర్శి మనోహర్, గ్రామస్తులు బాలాజీ, యాదు, నర్సింగ్, కాశీనాథ్, హన్మంత్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌గా ఎదిగి వైద్య సేవలందించాలి

నవతెలంగాణ-మద్నూర్



మున్నూరు కాపు నాగం వార్ హనుమాన్లు కూతురు హర్షిత నీట్‌లో రాష్ట్రంలో 412 ర్యాంకు సాధించి హైదరాబాదులోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీలో సీటును సాధించగా మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పెద్దలు మాట్లాడుతూ డాక్టర్ గా ఎదిగి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు ఎస్ గంగారం మద్నూర్ గ్రామ అధ్యక్షులు డాక్టర్ విజయ్, జనరల్ సెక్రెటరీ ఎస్ హనుమాన్లు, ఉపాధ్యక్షులు కే సాయిలు, క్యాషియర్ సంఘం సభ్యులు పి హనుమాన్లు, ఎస్ సాయిలు, బి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో దేశానికి తెలంగాణ దిక్సూచి

- పెన్షన్ పెంపుతో దివ్యాంగులకు మరింత ఆసరా : స్పీకర్ పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్/ఎల్లారెడ్డి/జుక్కల్

రాష్ట్ర ప్రభుత్వం.. దివ్యాంగులకు ఆసరా పింఛన్ పెంచి ఆదుకుంటోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం నసురుల్లా బాద్ మండల కేంద్రంలోని రాంమందిర్ కమ్యునిటీ హాల్ లో మండల పరిధిలోని అన్ని గ్రామాల 513 మంది దివ్యాంగులకు పెరిగిన ఫింఛన్ ప్రొసీడింగ్స్ పత్రాలను, అదే విధంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 30 మంది లబ్దిదారులకు చెక్కులను రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమములో ఆదర్శంగా నిలిచిందని రైతులకు అండగా నిలిచిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా డబుల్ బెడ్రూంలో ఆసరా పెన్షన్లు ఉచిత విద్యుత్ రైతుబంధు రైతు భీమా అలాంటి పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలసిందన్నారు. వికలాంగులకు దేశంలో అత్యధికంగా రూ. 4016 అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, ఎంపీపీ పాల్త్య విఠల్ , జడ్పిటిసి జన్నుభాయి ప్రతాప్ సింగ్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ మజీద్ , సొసైటీ చైర్మన్లు గంగారం దివిటీ శ్రీనివాస్, మారుతి పటేల్, నాయకులు కంది మల్లేష్, లక్ష్మీనారాయణ గౌడ్, ఖలీల్ మైస గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు పెంచిన పెన్షన్ ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న స్పీకర్ పోచారం

ఎల్లారెడ్డి : సంక్షేమ పథకాలలో దేశానికి తెలంగాణ దిక్సూచిగా నిలుస్తుందని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయని ఇది కేసీఆర్ నాయకత్వం వల్లే సాధ్యమని అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో మంగళవారం ఎల్లారెడ్డి, గాంధారి, నాగిరెడ్డి పేట్, లింగంపేట్, మండలాలకు చెందిన దివ్యాంగులకు పెంచిన పెన్షన్లను, బీడీ టేకేదారుల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు 3016 నుండి 4016



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

రూపాయలు పెన్షన్ పెంచి ఇస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని దివ్యాంగులందరూ కేసీఆర్‌కు అండగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో పేదల కోసం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ కేసీఆర్ కిట్, రైతల బీమా, రైతుబంధు వంటి పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదని అన్నారు.

బీజేపీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ ఇలాంటి పథకాలు అందజేయడం లేదని కానీ ఇక్కడ బిజెపి కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు అది చేస్తాం ఇది చేస్తామని గొప్పలు చెప్తున్నారని మొదటగా వాళ్ల పాలిస్తున్న రాష్ట్రాల్లో చేసి ఇక్కడ మాట్లాడాలని ప్రజలెవరు బిజెపి కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎప్పుడూ లేని అభివృద్ధి ఈ నాలుగు సంవత్సరాలలో జరిగిందని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ వంద పడకల ఆసుపత్రి నూతన బస్టాండ్ చిల్డ్రన్ పార్క్ పెద్ద చెరువు కట్ట నిర్మించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం అందని అదేవిధంగా గాంధారి లింగంపేట్ సదాశివ నగర్ రాజంపేట మండలాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని ఇది కేవ లం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలకు దమ్ముంటే చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అనంతరం దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ కుదు ముల సత్యనారాయణ, ఆర్డీవో ప్రభాకర్ తహశీల్దార్ సురేష్ ,ఎంపీపీ మాధవి బాలరాజు గౌడ్, జడ్పిటిసి ఉషా గౌడ్ ,నాగిరెడ్డిపేట జడ్పిటిసి మనోహర్ రెడ్డి ,ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు ,దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఎల్లారెడ్డి మండల బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్, నాలుగు మండలాల బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ పెంపు పట్ల హర్షం

జుక్కల్ : వికలాంగులకు పెన్షన్ నాలుగు వేలకు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలో వికలాంగుల ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కపిల్ పటేల్ మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన వెంటనే ఆగస్టు నెలలోనే ఖాతాలో జమ చేయడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి హరిష్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

వితంతు పెన్షన్ పంపిణీ

మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలో కొత్తగా మంజూరైన పలువురికి పెన్షన్‌ను మంగళవారం సర్పంచ్ పంపిణీ చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జడ్పీటీసీ శంకర్ నాయక్‌తో కలసి గాంధారి సర్పంచ్ ముమ్మాయి సంజీవ్ యాదవ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. చైర్మన్ సాయి కుమార్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ రెడ్డి రాజు, ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్, కో అప్షన్ మెంబర్ ముస్తఫ్ఫా, నాయకులు రాంకిషన్ రావు, జింగురు సురేష్, తూర్పు సంతోష్, పత్తి సాయిలు, దనున్జయ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ఆదర్శం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఎమ్మెల్సీ కవిత కితాబు ఇచ్చారు. స్థానిక దుబ్బ రోడ్డులోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని మంగళవారం అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. అనాథలకు మతిస్థిమితం లేని వారికి త్వరలో జిల్లాలో మనశ్శాంతి కోవెల ఆశ్రమం బిల్డింగ్ ఏర్పాటుకి సహకరిస్తామని తెలిపారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చేది కాంగ్రెస్సే..

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే పార్టీ అని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సౌదాగర్ గంగారం తెలిపారు డోంగ్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రంలో జూట బాజీ పాలన కొనసాగుతుందని కెసిఆర్ ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇవ్వడం ప్రజలకు మభ్యపెట్టి అధికారాన్ని చేజిక్కించుకోవడం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారం పటేల్, డోంగ్లి గ్రామ పెద్దలు మాజీ సింగిల్ విండో చైర్మన్ శివాజీ పటేల్, యూత్ కాంగ్రెస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గజ్జు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మానవతాసదన్‌ను సందర్శించిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని మానవతా సదన్‌ను నిజామాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సంపూర్ణ, సభ్యులు శోబా, రాజేంద్రప్రసాద్ మంగళవారం సందర్శించారు. పిల్లలతో కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సదన్‌లో ఉన్న సదుపాయాలు, విద్యా, వారి కోర్స్‌ల గురించి వివరంగా తెలుసుకున్నారు. సాయంత్రం సబ్జెక్ట్ ట్యూషన్ ఏవిధంగా ఉందనే తదితర విషయాలను విద్యార్థులకు, సదన్ కేర్ టేకర్ అందే రమేష్‌ను అడిగి తెలుసుకుని, పిల్లల ప్రొగ్రెస్ రిపోర్టులను పరిశీలించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండేవిధంగా చూడాలని కేర్ టేకర్ అందే రమేష్‌ను సూచించారు.

బీజేపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామా బాద్ నగరంలోని తొమ్మిదవ డివిజన్ వడ్డెర కాలనీకి చెందిన ఆలకుంట నవీన్ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో నవీన్ బూత్ స్థాయి కార్యకర్త కావడంతో వారి కుటుంబ సభ్యులను బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పరామర్శించారు. రూ.25వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక మండలాధ్యక్షుడు పుట్ట వీరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, డివిజన్ నాయకులు మహేష్, శివాజీ, గట్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న ధన్‌పాల్

అక్రమ అరెస్టులు ఐకమత్యానికి బలం

- ముందస్తు అరెస్టు పట్ల మున్నూరు కాపుల మండిపాటు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/మద్నూర్/జుక్కల్

ప్రగతి భవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా పలువురు మున్నూరుకాపు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. దీంతో ముందస్తు అక్రమ అరెస్టులు సిగ్గుచేటని నాయకులు మండిపడ్డారు.

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షుడు కల్లూరి నరహరి మాట్లాడుతూ రాజకీయంగా పెద్దపీట వేసి తమ డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా వెళ్తున్నామని పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు. మున్నూరు కాపులకు ప్రత్యేకంగా 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, లేదా బీసీడీకి 23శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ మున్నూరు కాపు అధ్యక్షులు సాతల్లి పండరి, రావుల సాయిలు,తైదల్ పండరి,సాయిలు, కరోబార్ పండరి, రామచందర్, తదితర మున్నూరు కాపులను పోలీసులు అరెస్ట్ చేశారు.



మద్నూర్‌లో.. మున్నూరుకాపుల అరెస్ట్



పెద్దకొడప్‌గల్‌లో..

మద్నూర్ : మున్నూరు కాపులు చేపట్టిన చలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు సంఘం నాయకులకు అరెస్టులు చేయించడం అక్రమ అరెస్టులు ఐక్యమత్యానికి బలం చేకూరుతాయని సంఘం నాయకులు పేర్కొన్నారు. మద్నూర్ మండలం మున్నూరు కాపులకు పోలీసులు చలో ప్రగతి భవన్ వెళ్లకుండా అడ్డుకొని అక్రమ అరెస్టులు చేయడం సరికాదని, మున్నూరు కాపులకు ఐదువేల కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ఉద్యమాలు ఆగవని పోలీస్ స్టేషన్‌లో మద్నూర్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఎస్ గంగారం విలేకరులతో మాట్లాడు తూ ప్రభుత్వానికి హెచ్చరించారు. రాష్ట్రంలో మున్నూరు కాపులకు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్నూరు కాపుల డిమాండ్లు నెరవేరేవరకు ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిన తొమ్మిది రకాల డిమాండ్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్ గంగారం, డాక్టర్ విజయ్, ఎస్ హనుమాన్లు, చౌల స్వామి, కే సాయిలు, రామ్ కిషన్, చౌల అనిల్, పి హనుమాన్లు జి శివాజీ టి రాములు ఉన్నారు

మున్నూరు అరెస్ట్

జుక్కల్ : జుక్కల్ మండల మున్నూరు కాపు సంఘం మండలం అధ్యక్షులు పెద్దఎడ్గి సర్పంచ్ అస్వత్‌వార్ వినోద్‌ను జుక్కల్ ఎస్సై ముందస్తు అరెస్ట్ చేశారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

అధికారమిస్తే.. అవినీతి రహిత పాలన

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం : మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దేశంలో, రాష్ట్రంలో అవినీతి లేని పాలన అందజేస్తామని, ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా రాకపోకలకు ఎలాంటి టికెట్ లేకుండా ఉచిత ప్రయాణం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మిట్టపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. రైతులకు నిరంతరాయంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందజేస్తామని, ఇదే కాకుండా రైతులను ఆదుకోవడానికి రెండు లక్షల రుణమాఫీ, ఏడాదికి రూ. 12వేలు అందజేసి తీరుతామని, బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులకు ఇతరులకు ప్రతినెలా 4వేల రూపాయల పెన్షన్ క్రమం తప్పకుండా అందజేస్తామని, దీనిలో ఎవ్వరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, పిసిసి డెలిగెట్ శేఖర్ గౌడ్, కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, ధర్మగౌడ్, హబీబ్, డాక్టర్ జహుర్‌తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరుకుపోయిన మురికి



పేరుకుపోయిన మురుగు

- దోమలు తయారై వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

ఇటీవల కురిసిన వర్షాలకు మురికి కాలువల్లో చెత్త చెదారం పేరుకుపోయి మురికి నీరు వెళ్లే దారి లేక నిల్వ ఉండడంతో అందులో దోమలు తయారై ప్రజలకు కుట్టడంతో డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా తదితర వ్యాధుల బారిన పడి ప్రజలు అనారోగ్యానికి గురై నానా ఇబ్బంది పడుతున్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని ఏడవ వార్డుతో పాటు ఆయా వార్డుల్లో మురికి కాలువల్లో చెత్త చెదారం నిండిపోవడంతో వర్షపు నీరు తోడై ఆ ప్రాంతం అంత మురికి గుంటగా తయారై దుర్గంధం వ్యాప్తి చెందుతుంది. దీంతో ప్రజలు చుట్టు పక్కల ఉండలేని పరిస్థితి ఏర్పడింది. నిలువ నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దుర్గంధం వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టడం లేదంటూ అధికారులు అవగాహన కల్పిస్తున్నట్లు ఫోటోలు దిగి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకొని వెళ్ళిపోతున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గ్రామపంచాయితీ అధికారులు, పాలకులు అవసరము ఉన్న చోట మురికి కాలువలు నిర్మాణం చేపట్టకుండా తమ లాభాలకే ప్రాధాన్యత ఇచ్చి అవసరం లేని చోట నిర్మాణాలు చేపట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అవసరమైన చోట మురికి కాలువలు నిర్మించి మురికి నీరు నిల్వకుండా తక్షణ చెర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాల్లోని లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీపీ సుర్నార్ యశోదా అందజేశారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ సమావేశ మందిరంలో మంగళవారం అందజేశారు. ఎంపిపి మాట్లాడుతు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ డబ్బులు పేద వర్గాలకు పెండ్లింట్లో చిరునవ్వులు చిందిస్తున్నాయని, సంతోషాలు విరజిల్లుతున్నాయని అన్నారు. కుటుంబాలకు అండగా కేసిఆర్ నిల్తుస్తూ మేనమామలాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి యశోదా, విండో చైర్మన్ శివానంద్, మాజీ ఎంపిపి బస్వంత్ రావ్ శట్కార్, జాగృతి కన్వీనర్ అనితాసింగ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాదారావ్ దేశాయి, సీనీయర్ నాయకుడు నీలుపటేల్, తహసీల్దార్ గంగాసాగర్, ఆర్ఐ రామ్ పటేల్, కాంగ్రేస్ నాయకులు దాదారావ్ పటేల్, మండలంలోని సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు మొద్దు నిద్ర వీడాలి

జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

సర్కారు ముద్దు నిద్రను వీడి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని రామారెడ్డి రంగా చెరువు అలుగు తెగి నీరు వృధా పోతుందని, గత జడ్పీ సమావేశం తో పాటు, కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన సర్కారు, ప్రజా ప్రతినిధు ప్రకటనలకే పరిమితమై, సమస్య పరిష్కారానికి కృషి చేయకపోవడంతో, రంగ చెరువు అలుగును కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం మట్టినింపారు. అనంతరం పూర్తి స్థాయిలో మట్టిని నింపి రైతులను ఆదుకోవాలని వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గి రెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గజ్జల చిన్న రాజు, బండి ప్రవీణ్, వెంకటస్వామి, గొల్ల రాజు, గంగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్ర పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా గుర్రపు బాల్ రాజు , ఉపాధ్యక్షులుగా గూడ నర్సింలు , రామ్మోహన్ , గౌరవ అధ్యక్షులుగా సన్నపుల కృష్ణ , ప్రధాన కార్యదర్శిగా కర్రె శ్రీనివాస్ , క్యాషియర్ గా బైరోల్ల రోహన్ , సహాయ కార్యదర్శిగా గుర్రపు విట్టల్ , చుక్కల తీర్థం రాములు సభ్యులుగా చుక్కల తీర్థం , చిట్యాల శ్రీనివాస్, సన్నపుల దత్త్రాత్రి , గుర్రపు రమేష్ కుమార్ , అన్నం రామకృష్ణ , సే ర్ల రమేష్, గుర్రపు గోపాల్ , గుర్రపు కృష్ణ సలహాదారులుగా ఎన్నుకున్నారు.

బెదిరింపుకు పాల్పడిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-లింగంపేట్

రైతులను బెదిరించి ఆత్మహత్యాయ త్నానికి కారణమైన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నిజ్జన రమేష్ డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులతో లింగంపేట్ మండలంలోని ముంబాజీపేట్ గ్రామానికి సంబంధించిన రైతు విజయ్ కుమార్ ఆత్మహత్యాయత్నం చేయగా కామారెడ్డిజిల్లా కేంద్రంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. మంగళవారం ఆయనను పరామర్శించారు. తాతల నుండి వారసత్వంగా వచ్చిన భూమి అంటే మూడవ తరం రైతుల పట్టా భూములలో పారెస్టు అధికారులు కారణం లేకుండా చెట్లు పెడుతాము ఈ భూములు మీవి కావు అని బెదిరింపులకు పాల్పడటం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ప్రభుత్వం జారిచేసిన పట్టా పాస్ బుకు లు ఉన్నాయని, రైతులు తరతరాలుగా భూములు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి రైతు గుర్రం విజయ్ కుమార్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పూల్ సింగ్ నాయక్, రైతు నాయకులు అంజయ్య, విజయ్ కుమార్, సాయి బాబా పాల్గొన్నారు.



బాధితుడితో మాట్లాడుతున్న రమేశ్

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శ్రావణమాస పూజ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు శ్రావణ మాస పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి సింధూర పూజలు నిర్వహించి, మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో, ఆలయ కమిటీ భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాలతి సంతోష్ గుప్తా, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు ఇస్సాయిపేట భైరయ్య, రాజేందర్ గౌడ్, ఈవో ప్రభు, సిబ్బంది సురేందర్, నాగరాజు, పూజార్లు శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సురేందర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో యాదవ సంఘం సభ్యులు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజువ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయనికి చేరుకొని ఎమ్మెల్యే సురేందర్‌కు పార్టీ టికెట్ ఇచ్చినందుకు గాను గాంధారి గ్రామ యాదవ సంఘం సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అలాగే కామారెడ్డి జిల్లా నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్నందున హర్షభవం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-వేల్పూర్

మండలంలోని అమీనాపూర్ గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్రకు కొనసాగింపుగా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని గడపగడపకు ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి మంగళవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో అమీనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీరడి భాగ్య, వేల్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గా వడ్ల జీవన్, మండల కోఆర్డినేటర్‌గా నీల రవిని నియమించారు. మంగళవారం వారికి నియామకపత్రాలు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుభాశ్‌రెడ్డి, కోఆర్డినేటర్ గైని సురేశ్ అందజేశారు.

ఓటరులారా ఆలోచించండి..



● ఆలోచన రేకెత్తిస్తున్న ఫ్లెక్సీ ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

ఎన్నికల పోరు మొదలైంది. వివిధ పార్టీల నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాగా పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు, ఆటోవాలా అబ్దుల్ హుస్సేన్ తన ఆటోకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రతి ఒక్కరినీ ఆలోచింపచేస్తుంది. ఐదు సంవత్సరాలు పాలించే నాయకుడు ఓటు కోసం మీకు ఇచ్చే లంచం రూ.500.. రోజుకు 27పైసలు. బిచ్చమెత్తుకునేవాడు కూడా 27 పైసలు తీసుకోడు. మంచి నాయకుడు కావాలా.. డబ్బు కావాలా. ఆలోచించండి. అంటూ తన ఆటో వెనుక ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరినీ ఆలోచింపచేస్తుంది.

కళకళలాడుతున్న చెక్ డ్యాం.



నవతెలంగాణ-బోధన్

మండలంలోని పెగడాపల్లి-చిన్న మావంది గ్రామం శివారు మధ్యలో నిర్మించిన చెక్‌డ్యామ్ నిరంతరం నీటితో కళకళలాడుతుంది. ఈ చెక్ డ్యాం నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి బోరుబావుల్లో నీటిమట్టం పెరిగాయని, దాంతో పంటలకు పుష్కలంగా సాగు నీరు అందుతుందని శివారు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సౌకర్యార్థం వాగుపై చెక్ డ్యాం నిర్మించి పంటలకు పుష్కలంగా సాగునీరు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు ఆయా గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపి, ఆయన మేలు మరువలేమంటున్నారు.

జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు రాణి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



రాణికి సన్మానం

మండలంలోని హాసకొత్తూర్ ఉన్నత పాఠశాలలో హిందీ భాష ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పి.రాణి జాతీయస్థాయి హాకీ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో హాకీ మాంత్రికుడు ధ్యానచంద్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయస్థాయి హాకీ క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు రాణిని పాఠశాల ఉపాధ్యాయ బృందం పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల హైదరాబాద్ జింఖానా మైదానంలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రీడా పోటీలలో హాకీ విభాగంలో రాణి పాల్గొని అద్భుత క్రీడా పటిమను ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. నవంబర్‌లో ఒరిస్సాలో జరగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున రాణి పాల్గొననున్నారు. జాతీయ పోటీలలో విజయం సాధించాలని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మూడు చట్టాలను తిప్పి కొట్టిన ఘనత కార్మికులది

నవతెలంగాణ-రెంజల్

రైతాంగం ఎంత కష్టపడినా గిట్టుబాటు ధర లేకపోవడం, కేంద్రం మూడు చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ వ్యవసాయానికి పెద్దపీట వేయడానికి ప్రయత్నించగా.. ఆ చట్టాలపై రైతాంగం పోరాటాలు చేసి విజయం సాధించిందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.గంగాధర్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం తీసుకువచ్చిన మూడు చట్టాలను రైతాంగం 13 నెలల పాటు ఉద్యమాలు చేయగా 740 మంది రైతులు మృతి చెందారని, నరేంద్ర మోడీ మెడలు వంచి చట్టాలను తిప్పి పంపిన ఘనత రైతులదేనని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ చట్టాలను అమలు చేయకపోవడం తిరిగి రైతులు పోరాటాలకు సిద్ధమవుతున్నామని ఆయన స్పష్టం చేశారు. దేశంలో వ్యవసాయ కార్మికులు 14 కోట్ల మంది ఉన్నారని, వారికి కేంద్ర ప్రభుత్వం కేవలం మూడు నెలలు మాత్రమే పనిని కల్పించి మిగతా రోజులలో బస్సులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఐడెంటీ కార్డులను మంజూరు చేసి వారికి నెలకు రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయ గౌడ్, జిల్లా కార్యదర్శి జి.కిషన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్ జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్, సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్వతి రాజేశ్వర్, మండల నాయకులు వడ్డెన్న, నసీర్, పెద్దులు, పసుల గోపాల్, మోహన్ అన్న జబ్బార్ హామిద్, సిద్ధ పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యాధికారి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-ఆర్మూర్

ఉమ్మడి బోధన్ మండల పశువైద్య అధికారి కలీం బేగ్ గుండెపోటుతో ఆకస్మిక మృతి తీవ్ర విషాదాన్ని నింపిందని ఏరియా వెటర్నరీ హాస్పిటల్ సహాయ సంచాలకులు ఎండీ జియావుద్దీన్, పెర్కిట్ పశువైద్యాధికారి లక్కం ప్రభాకర్ మంగళవారం తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తరపున తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్టు వారు తెలిపారు.

శ్రీ వేద పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-కోటగిరి



మండల కేంద్రంలోని శ్రీ వేద పాఠశాలలో బోధన్ దీక్షిత్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. హెచ్.పీ గ్యాస్ యాజమాన్యం ఈ ఏడాది రక్షాబంధన్ వేడుకలకు ఉత్తమ వినియోగదారులను సన్మానించేందుకు నిర్ణయించటంతో, కోటగిరి శ్రీ వేద హైస్కూల్ కరస్పాండెంట్ తెల్ల అక్షర రవికుమార్‌ను దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఆదినారాయణ ఉత్తమ వినియోగదారులుగా ఎంపిక చేసి సత్కరించారు. కార్యక్రమంలో కోటగిరి లయన్స్ క్లబ్ డైమాండ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరావు పటేల్, కప్ప సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల, షామిలీ, సంధ్య, సాయిపవన్, సాయినాథ్, రమేష్, భీమ్రావు, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన బీడీ కార్మికులు

నవతెలంగాణ-ఆర్మూర్

నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపు మేరకు హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద మంగళవారం జరిగే మహాధర్నా కార్యక్రమానికి 400ల మంది బీడీ కార్మికులు తరలివెళ్లారు. బస్సులు ప్రారంభానికి ముందుగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు మాట్లాడుతూ.. మోడీ బీడీ పరిశ్రమలు దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని, సిగరెట్ కంపెనీలకు ఊడిగం చేసే పనిలో నిమగ్నమయ్యారని ఆయన అన్నారు. కార్మికుల ఉపాధిని రక్షించాలని లేదా ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవనోపాధి భృతిని ఇవ్వాలని దాసు డిమాండ్ చేశారు. దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉంటే కేవలం ఐదు కోట్ల మందికి ఈఎస్ఐ చట్టాలు అమలవుతున్నాయని కోట్ల మందికి సామాజిక చట్టాలు అమలుకాక, అతి తక్కువ వేతనంతో పేదరికంలో బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ మాట్లాడారు. తరలినవారిలో యూనియన్ నాయకులు చిట్టిక్క, మన్నెమ్మ, ధనలక్ష్మి, షబానా, లక్ష్మి, గంగామణి, రాజశ్రీ, అబ్దుల్, ప్రిన్స్, ఎస్.రవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సాయి మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు పనికిరాని వస్తువులను ఉంచుకోవద్దని, దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా అభివృద్ధి చెంది డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. అలాగే పెర్కిట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దోమ పుట్టుక గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి, దోమల నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు ఎస్తేరు రాణి, గణేష్, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్ కేవలం క్రీడాకారుడు కాదు

భారతమాత ముద్దు బిడ్డ



నిజామాబాద్‌సిటీ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీ చైర్మెన్

● జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ఆర్మూర్

ధ్యాన్ చంద్‌ను కేవలం క్రీడాకారుడిగా మాత్రమే చూడవద్దని అతని దేశభక్తి మనందరికీ అనుసరణీయమని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. ధ్యాన్‌చంద్ ఆట తీరు చూసి ముగ్ధులైన ఆనాటి జపాన్ ప్రధాని హిట్లర్ అతనికి జపాన్ పౌరసత్వంతో పాటు జపాన్ హాకీ జట్టు కెప్టెన్‌గా బాధ్యతను ఇస్తానని అడిగినా తన దేశం కోసమే ఆడుతాను తప్ప మరో దేశం కోసం ఆడనని తేల్చి చెప్పిన ధ్యాన్ చంద్ మనందరికీ ఆదర్శమన్నారు. క్రీడా దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్ర, జిల్లా క్రీడా శాఖ అధికారులను అభినందించారు. నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారుల కోసం ఎంతటి పోరాటానికైనా, క్రీడా మైదానాలను కాపాడుకోవడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని అన్నారు. ఆగస్ట్ 29 హాకీ మాంత్రికుడు, భారత హాకీ దిగ్గజం స్వర్గీయ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన, క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పలు క్రీడా పోటీలలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 7గంటలకు నాగారంలోని రాజారాం స్టేడియంలో ప్రారంభమైన ఈ పోటీలు 100మీ, 200మీటర్ల పరుగు పందెం, శూలం విసురుట, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లలో పోటీలు జరిగాయి. కలెక్టర్ గ్రౌండ్‌లో హాకీ పోటీలు జరిగాయి. హాకీలో మొత్తం 6 జట్లు పాల్గొన్నాయి. మొత్తం క్రీడల్లో 128 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, స్థానిక కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ క్రీడలను ప్రారంభించారు. పోటీలలో విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్, నుడా చైర్మన్, జిల్లా అధికారుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, జిల్లా క్రీడా అధికారి ముత్తన్న, హాకీ అసోసియేషన్ కార్యదర్శి రమణ, కోశాధికారి సురేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్మూర్ : ఆల్‌ఫోర్స్ పాఠశాలలో..

ఫోటోతో పెట్టండి..

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు..

ఆర్మూర్ : పట్టణ శివారులోని గాంధీనగర్ ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో, మండలంలోని మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, బ్రాహ్మణపల్లి శివారులోని ఆల్ఫోర్స్ పాఠశాలలో జాతీయ క్రీడా సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ జీవితంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, భావితరాలకు అవగాహన పెంచేవిధంగా క్రీడల ఆవశ్యకతను వివరించారు. ఆల్ ఫోర్స్ పాఠశాలలో నాలుగు నుంచి పదవ తరగతి విద్యార్థులు స్పోర్ట్స్ ఆకారంలో కూర్చొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించారని వివరించారు. కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల పాలనాధికారిని పద్మ, పీఈటీ నిఖిత, మగ్గిడి పాఠశాల ఇంచార్జ్ ప్రథమ ఉపాధ్యాయులు శివాజీ, వ్యాయామ ఉపాధ్యాయులు మధు, ఆల్‌ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వర్‌రావు, పీఈటీలు హరీష్, బలరాం, ఈశ్వర్, నీలిమా తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష మకరందం కమనీయం

నవతెలంగాణ-సిరికొండ/బాల్కొండ

మాతృభాష మకరందం కమనీయమని, తెలుగు భాష ఉద్యమ పితామహుడు, మాండలీకానికి ఆద్యుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని, తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య అన్నారు. మంగళవారం గిడుగు వెంకట రామమూర్తి, విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు, పద్మవిభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ వారి చిత్రపటాలకు పూలమాలను అలంకరించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్లిష్టమైన గ్రాంథిక భాష ద్వారా సామాన్యులకు విషయ పరిజ్ఞానం, కఠినమైన నేపథ్యంలో వ్యవహారిక భాషపై ఉద్యమించిన మహనీయుడు రామ్మూర్తి అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని, మనసులోని భావాలను వ్యక్తీకరించడంలో మాతృభాషను మించిన భాష లేదని, తల్లిపాల వంటి తెలుగు భాష ఉన్నతికి మనందరం పాటుపడాలన్నారు. బాల్యం నుంచి క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ధ్యాన్చంద్ ఉత్తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరచుటకు నిరంతరం కృషి సల్పిన విశిష్ట క్రీడాకారులు అన్నారు. సైనిక ఉద్యోగంలో చేరిన హాకీ క్రీడా పోయిన ఉన్న మక్కువతో ప్రపంచ దేశాల సరసన భారత్‌కు స్థానం కల్పించి, ఒలంపిక్స్‌లో మూడుసార్లు స్వర్ణ పథకాలతో హ్యాట్రిక్ సాధించుటకు కృషి చేసిన క్రీడా నిపుణుడు మనదేశ ఆణిముత్యం ధ్యాన్‌చంద్ అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించడంలో ఆటంకాలు కానేకావని క్రీడా స్ఫూర్తితో అలుపెరుగని పోరాటం చేసి విజేతలు అయ్యేంతవరకు శ్రమించాలన్నారు. ఆటల వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించబడుతుందని, అందరూ వాటిలో భాగస్వాములు కావాలన్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండ : బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీ గిడుగు వెంకట రామమూర్తి జన్మదినోత్సవం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ ఎంపీడీవో సంతోష్ కుమార్ పాల్గొని తెలుగు భాష గొప్పతనాన్ని కొనియాడారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు. మంగళవారం అర్సపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేఎం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్లపై 14 నెలల పాటు జరిగిన చరిత్రాత్మక రైతు ఉద్యమానికి తలొగ్గి ఇచ్చిన హామీలు అమలు చేయక మోదీ ప్రభుత్వం భారత రైతాంగానికి మోసం చేసిందని, దీనితో పాటు రైతులపై పెట్టిన అక్రమ కేసులన్నింటినీ ఎత్తివేసి ఉద్యమంలో అమరులైన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, తదితర డిమాండ్లతో ఈ సదస్సు నిర్వహించుతున్నామని భూమయ్య తెలిపారు. ఈ సదస్సుకు ఎస్.కేఎం రాష్ట్ర నాయకులు హాజరై కేంద్ర ప్రభుత్వ రైతంగా వ్యతిరేక విధానాలపై మాట్లాడుతారని ఈ సదస్సు ద్వారా రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేయడానికి తగిన నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నాయక్‌వాడీ నర్సయ్య బి.సాయిలు, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

● కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ భవన్ ఎదుట కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన ప్రతి బూత్‌కు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించే ప్రక్రియపై కాంగ్రెస్ మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మండల అధ్యక్షులు తమ మండలంలోని ప్రతి బూత్‌కు ఏజెంట్‌ను నియమించాలని, తద్వారా ఓటర్ జాబితాలో జరిగే అవకతవకలను నియంత్రించగలమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కష్టపడి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని, రాబోయే 90 రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కవిత, మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న భయంతో మతిస్థిమితం కోల్పోయి ఏమీ మాట్లాడలో తెలీక కాంగ్రెస్ పార్టీపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కవిత, ప్రశాంత్‌రెడ్డి అవినీతిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మోహన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయలు ఇస్తామని, పేద ప్రజల వైద్యం కొరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇస్తామని, నిరుద్యోగ యువతకు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఆసరా పింఛన్ 4000 రూపాయలు ఇస్తామని, 18 సంవత్సరాలు నిండి చదువుకునే ప్రతి అమ్మాయికి ఎలక్ట్రిక్ స్కూటీ అందిస్తామని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, రూరల్ ఇంచార్జ్ భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, బాన్సువాడ ఇంచార్జ్ పాల్గొన్నారు.

టీయూ బీసీ బోధనేతర సిబ్బందికి రాష్ట్ర సంఘంలో చోటు



చోటు సంపాదించిన వారికి అభినందన..

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ఎన్నికలలో తెలంగాణ యూనివర్సిటీ బోధనేతర సిబ్బందికి వివిధ పదవులు వరించాయి. తెలంగాణ రాష్ట్ర బి.సి ఉద్యోగుల సంఘం వైస్‌ప్రెసిడెంట్‌లుగా టీయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న బి.సాయాగౌడ్‌ను, అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.వినోద్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ యూనివర్సిటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి.భాస్కర్‌ను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ హెచ్.రేవంత్, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ ఎన్నికకు సంబంధించిన నియామకపత్రాలను అందుకున్నారు. వీరి నియామకం పట్ల తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి, బోధన, బోధనేతర, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఉద్యోగులకు న్యాయపరంగా అందాల్సిన సౌకర్యాల సాధనకు పోరాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ముప్కాల్



మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఉదయం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను గౌరవప్రదంగా సన్మానించుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ నాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. కార్యక్రమంలో 1989-90 విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమీనాపూర్‌లో గడపగడపకూ స్టిక్కర్

నవతెలంగాణ-వేల్పూర్

మండలంలోని అమీనాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ యాత్రకు కొనసాగింపుగా పార్టీని బలపరచడానికి బీఆర్ఎస్ గడపగడపకు స్టిక్కర్‌లను ఆటోలకు అతికించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి తరపున మంగళవారం కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు మహేందర్, ఉపాధ్యక్షుడు సాగర్, మాజీ ఉపసర్పంచ్ ముత్తెన్న, కిష్టయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సతీమణి జన్మదిన వేడుకలు





బోధన్ : సాలూరాలో కేక్ కటింగ్ ఎడపల్లి : కేట్ కట్ చేసి ఫాతిమాకు తినిపిస్తున్న జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదిన వేడుకలను మంగళవారం బోధన్ మండలంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాలూర మండలం జాడిజమాల్‌పూర్ గ్రామంలోని వృద్ధాశ్రమంలో ఆమె జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమానికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే వృద్ధులకు సేవ చేయాలనే సంకల్పంతో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్ మాటాడుతూ.. బోధన్ నియోజకవర్గంలో ఉన్న పేదలకు సోదరి ఆయేషా ఫాతిమా ఎంతోమంది నిర్భాగ్యులకు ఆదుకుంటున్నారని అన్నారు. ఎంపీపీ బుద్దె సావిత్రి, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నర్సయ్య, ఏఎంసీ వైస్‌చైర్మన్ సాలూరా షకీల్, సర్పంచ్‌లు ఆర్.గంగాధర్, ఎస్కే అమీర్, చింతం నాగయ్య, బేగరి లక్ష్మి, నర్సారెడ్డి, ఎంపీటీసీలు వెంకట్ రావు, శివకుమార్, గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ అంతయ్య, బోధన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు గణేష్ పటేల్, బిఆర్ఎస్ నాయకులు నక్క లింగయ్య, గురు బ్రమ్మ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీలో అన్నదానం..

బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదినం సందర్భంగా బోధన్ ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సాలూర మండల కేంద్రంలో సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షకీల్ అమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐడీసీఎంస్ డైరెక్టర్ రాజాగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేజీ గంగారాం, మాజీ ఉప సర్పంచ్ సాయిలు, వార్డు సభ్యులు గంగాధర్, ప్రవీణ్, నబ్బు, అంగన్వాడీ సిబ్బంది, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం..

బోధన్‌టౌన్ : ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ ఎండి రహీం బృంద సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థి విభాగ అధ్యక్షులు సతీష్ చారి, శంకర్, సాయి చైతన్, వేటగిరి రవి, చరణ్, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర దేశాయ్ పాల్గొన్నారు.

వికలాంగులకు మోటారు సైకిళ్లు పంపిణీ

బోధన ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదిన పురస్కరించుకొని ఎమ్మెల్యే షకీల్ ఇంటి వద్ద వికలాంగులకు మోటార్ సైకిళు పంపిణీ చేశారు.

విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ..

ఆయేషా ఫాతిమా జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే షకీల్ ఇంటి వద్ద విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఇందుకు సహాయ సహ కారాలు అందించిన ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమాకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల వితరణ..

రెంజల్ : మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు సిమెంట్ బెంచీలను అందజేశారు. బోధన్ ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ ఆమీర్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నాయకులు ఈ సిమెంట్ బెంచీలను అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బోధన్ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమ జన్మదిన వేడుకలను స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో, బోర్గం గ్రామంలోని పాఠశాలలో, తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.